క్లుప్తంగా

సాగుదారుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



ధర్నా చేస్తున్న బాధిత రైతులు, నాయకులు

పెద్దారవీడు: సాగులో ఉన్న రైతుల పొలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని రైతు సంఘ జిల్లా నాయకులు దుగ్గుబాటి సోమయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవార తోకపల్లి రైతులు ధర్నా చేశారు. బాధితులు మాట్లాడుతూ తోకపల్లి రెవెన్యూ ఇలాకలో అనేక సంవత్సరాలుగా వారసత్వం రీత్యా సంక్రమించిన తమ భూమిని గ్రామంలో భార్య సర్పంచ్‌గా ఉన్న కాలంలో భర్త దాదాపు 30 మందికిపైగా రైతుల భూములను గతంలో తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను మేనేజ్ చేసి తన పేరు, బినామీలైన తన బంధువుల పేర్లతో దాదాపు 50 ఎకరాలకు పైగా భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారని వాపోయారు. అతని పైరుపై ఉన్న అక్రమ ఆన్‌లైన్‌లో భూములను తొలగించాలని, వాస్తవ హక్కుదారులుగా ఉండి తమ స్వాధీన అనుభవంలో ఉన్న, వారసత్వరీత్యా సంక్రమించిన తమ పేర్లపై ఆన్‌లైన్‌లో ఎక్కించాలని కోరారు. సోమయ్య మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం అనేక సంవత్సరాలుగా అవినీతికి నిలయంగా మారిందని, సాగులో ఉన్న రైతుల భూములను ఎటువంటి ఆమోదయోగ్యమైన పత్రాలు లేకుండా అక్రమంగా ఆన్‌లైన్ చేయించడం చట్ట వ్యతిరేకమని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా సదరు రైతులు రెవెన్యూ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహిస్తున్నారని, ఉన్నతాధికారులకు సైతం వినతిపత్రాలు ఇచ్చినా కూడా పరిష్కరం కాకపోవడం తీవ్ర అభ్యంతరకరమని, వెంటనే అక్రమంగా పొందిన భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించాలని, వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకుంటే తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక ఆందోళనలు సైతం చేసేందుకు వెనుకాడబోమని అధికారులను హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతపత్రాన్ని తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు అందజేశారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని, వాస్తవంగా సాగులో ఎవరు ఉన్నారో విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. దర్నాలో రైతు సంఘ సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, మార్కాపురం, దోర్నాల మండల రైతు సంఘ నాయకులు గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి, దుగ్గెంపుడి తిరుపతిరెడ్డి, బాధిత రైతులు వల్లముల మల్లికార్జున, చేతుల వెంకటేశ్వర్లు, సీహెచ్ యోబు, నరాల శ్రీనివాసరావు, సీహెచ్ బుజ్జి, కొత్త కృష్ణ, మేకల నాగరాజు, భారతి, ఉప్పలపాటి కోటయ్య, మేకల సుబ్బారావు, ఎన్.గురవయ్య, ఎం.పోతురాజు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ


ఎరువులను పరిశీలిస్తున్న ఎస్సై

తాళ్లూరు: మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఎస్సై ఎస్.మల్లికార్జునరావు తన సిబ్బందితో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అన్ని ఎరువులూ రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట దుకాణాల యాజమానులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వాడవాడలా వైఎస్సార్‌కు ఘన నివాళులు


దర్శి: వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ


దర్శి: తూర్పువీరాయపాలెంలో రాజన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి


దర్శి: గడియార స్తంభం సెంటర్‌లో రాజన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి, వెంకాయమ్మ

దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం వాడవాడలా ఆయనకు ప్రజలు నివాళులర్పించారు. దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన పాలనలో పొందిన మేలులను పేదింటి తల్లులు గుర్తుకు తెచ్చుకున్నారు.

- దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో పలు సేవా కార్యక్రమాలు
- మహానేతను గుర్తుకు తెచ్చుకున్న పేదింటి తల్లులు
- మరిచిపోలేని వ్యక్తి రాజన్న
- ఆయన పథకాలు ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి
- వైఎస్సార్‌కు జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ ఘన నివాళులు

దర్శి:

తెలుగు ప్రజలు మరిచిపోలేని ఒకే ఒక్క నాయకుడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి..అని దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని దర్శి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని కొత్తరెడ్డిపాలెం, గడియారం స్తంభం సెంటర్, వైఎస్సార్ సెంటర్‌లో ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సెంటర్‌లో పేదలకు అన్నదానం చేశారు. మండలంలోని రాజంపల్లి, తూర్పువీరాయపాలెం గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో జన్మజన్మలకు గుర్తు పెట్టుకుని మరిచిపోలేని మరుపురాని మహానేత దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి..అని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేసిన మొట్ట మొదటి నాయకుడు, పాదయాత్రకు అర్థం తెచ్చిన మహానేత రాజన్నే అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 104,108, రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు రుణ మాఫీ, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలను సృష్టించిన సృష్టికర్త అని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఫీజురీయింబర్స్‌మెంట్ రాజన్న పుణ్యమేనన్నారు. కార్పొరేట్ వైద్యం పేదలకు అందించిన మహానేత..అని అన్నారు.. ఇప్పటికీ మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా రాజశేఖర్‌రెడ్డి పథకాలే కొనసాగుతున్నాయంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థం చేసుకోవచ్చన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాజన్న పాలనలో రైతులకు పంటలు సక్రమంగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాజన్న మరణంతో రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా చితికిపోయిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేదలకు మంచి రోజులు రావాలన్నా మళ్లీ జగనన్న సీఎం కావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దర్శి, కురిచేడు, ముండ్లమూరు, దొనకొండ మండల కన్వీనర్లు వెన్నపూస వెంకటరెడ్డి, యన్నాబత్తిన సుబ్బయ్య, చింతా శ్రీనివాసరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రటరీ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ, రాష్ట్ర కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కేవీరెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబూరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కోట వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, విద్యార్థి విభాగం కో ఆర్డినేటర్ దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, సూదిదేవర అంజయ్య, నాయకులు బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, రంగ సుబ్బారెడ్డి, కై పు అశోక్‌రెడ్డి, కొడవటి జాన్, భాస్కర్, గర్నెపూడి సామ్యేల్, ఏసుదాసు, నలదిమ్ము రమణారెడ్డి, చిరంజీవిరెడ్డి, మజ్జువలి, అన్నవరపు రవి, కుంటా అచ్చారావు, సురేష్, షేక్ బాజీ షరీఫ్, భాస్కర్ పాల్గొన్నారు.


దొనకొండ: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


పుల్లలచెరువు: అల్పాహారం పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కురిచేడు: పులిహోర పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

తాళ్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో దివంగత నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. మండల కేంద్రం తాళ్లూరులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి అధ్యక్షతన పలు వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ గోళ్లపాటి మోషే, మండల ఉపాధ్యక్షుడు పులి ప్రసాద్‌రెడ్డి, ఆలోకం హరిబాబు, కొర్రపాటి విష్ణు, కైపు అశోక్‌రెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, నారాయణ శెట్టయ్య, షేక్ లతీఫ్ (బచ్చా), సర్పంచ్‌లు చార్లెస్ సర్జన్, కోటా వెంకటరామిరెడ్డి శివలక్ష్మి, షేక్ వలి, మంచాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు యామర్తి ప్రభుదాస్, యోహోన్ పుల్లమ్మ, నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు యత్తపు మధుసూదన్‌రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కటకంశెట్టి శ్రీనివాస్‌రావు, పూసూరి దేవదానం, సంగు కొండారెడ్డి, గూడా గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి (గోల్డ్), యానం గోపీకృష్ణ, గోపు శ్రీనువాసులురెడ్డి, మన్నేరెడ్డి, సుబ్బారావు, షేక్ మస్తాన్, కైపు కోటిరెడ్డి, ఖాశింవలి, కరిముల్లా, షేక్ లతీఫ్, ఎర్రయ్య పాల్గొన్నారు.

మండలంలోని వెలుగువారిపాలెం, నాగంబొట్లపాలెం, తూర్పుగంగవరం, బెల్లంకొండవారిపాలేల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన దివంగత నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సభలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం రాత్రి హాజరయ్యారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోళ్లపాటి మోషే, యువజన విభాగం అధ్యక్షుడు కొర్రపాటి విష్ణు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు లతీఫ్ (బచ్చా), రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ప్రజల హృదయాల్లో వైఎస్ జ్ఞాపకాలు పదిలం

పుల్లలచెరువు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నాయని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రం, పలు గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీ బి.సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్.రాములు, జెడ్పీటీసీ వాగ్యానాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘు, సర్పంచ్‌లు రమణారెడ్డి, బాలునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, వలంటరీ విభాగం అధ్యక్షుడు వాసు, మహిళా విభాగం అధ్యక్షురాలు రమణమ్మ, నాయకులు కాశయ్య, హరినాయక్, శంకర్‌రెడ్డి, చరణ్ రెడ్డి, లక్ష్మానాయక్, బ్రహ్మానందరెడ్డి, జక్కి వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, గుంటి శ్రీను, ఇస్సాక్, మైనారిటీ నాయకుడు ఖాశిం పాల్గొన్నారు.

త్రిపురాంతకం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్రిపురాంతకంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ ఆంజనేయరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్ గణపవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు ఎస్.సుబ్బారావు, బి.సుబ్బారావు, ముసలయ్య, శంభిరోడ్డు, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, బాలునాయక్, శారా, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

పెద్దదోర్నాల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నటరాజ్ సెంటర్‌లో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మా యల్లేష్, లాలూనాయక్, యక్కంటి లింగారెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, గూండారెడ్డి రమణారెడ్డి, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, చిట్టి వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఇస్మాయిల్, బొగ్గరపు రమేష్, పల్లా మల్లికార్జున, వల్లభనేని పవన్‌కుమార్, బరిగెల జ్యోతి, మాండ్ల వెంకటేశ్వర్లు, సాదం పిచ్చయ్య, షేక్ జబ్బార్, జీనేపల్లి వెంకటేశ్వర్లు, ఒంటేరు నాగేశ్వరరావు, కర్రా మల్లారెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని చిన్నదోర్నాలలో గుండారెడ్డి మల్లికార్జురెడ్డి, జంకె సుబ్బారెడ్డి, దూదేకుల ఖాసింపీరా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

దొనకొండ (కురిచేడు): మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్, చందవరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోరా పంపిణీ చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుంటు పోలయ్య, జిల్లా యాక్టివిటీ సభ్యుడు బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, దర్శి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినుకొండ కొండలరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వల్లభరామారావు, బీసీ సెల్ అధ్యక్షుడు పత్తికొండ వెంకట సుబ్బయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు వడ్లమూడి బుజ్జి, సర్పంచ్‌లు నూనె సరోజావెంకటరెడ్డి, యద్దనపూడి జాన్ ప్రకాష్, విప్పర్ల చిన్న వెంకటేశ్వర్లు, పాతకోట కోటిరెడ్డి, రామగిరి హుస్సేన్, సైరాభాను, ముడమంచు కృష్ణమూర్తి, తమ్మనేని సుబ్బారెడ్డి, గుమ్మా కృష్ణమూర్తి, ముడమంచు వెంకటేశ్వర్లు, ముడమంచు శివ, పాతకోట కాశిరెడ్డి, తాల్లూరి లక్ష్మీ నగేష్, కసిబిసి నాగరాజు, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, షేక్ బాబావలి, సయ్యద్ రహంతుల్లా, చిలుకూరి నాగార్జునరెడ్డి, షేక్ రసూల్, సయ్యద్ ముజాయిద్, విప్పర్ల సుబ్బయ్య, ముప్పా రమణయ్య, తమ్మనేని స్వాతి, పిక్కిలి అంకయ్య, డోలా చంద్ర, అచ్చయ్య, టి.మదన్, కోలా కృపారావు, ముడమంచు చిన్న యల్లయ్య, గుమ్మా ఆదినారాయణ, నూనె రవి, వై.నాగేశ్వరరావు, ముడమంచు చిన్న ముసలయ్య, యరగొర్ల బాలకృష్ణ, చింతగుంట్ల నాగార్జున, చింతగుంట్ల స్వామిదాసు, చింతగుంట్ల చిన్న వెంకటయ్య, పాడతరపు పోలయ్య, గొంగటి పోలిరెడ్డి, జొన్నకూటి సుబ్బారెడ్డి, మోడి బాలయ్య, యామన బ్రహ్మారెడ్డి, గుడిపాటి నాసరయ్య, మంచికంటి రామిరెడ్డి, తేలుకుట్ల శివారెడ్డి, ఏ.రామయ్య, ఎం.వెంకటయ్య, ఆది సుబ్బారావు, కోటేష్, వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వరరెడ్డి, పాతకోట ఆదినారాయణరెడ్డి, తమ్మనేని వెంకటేశ్వరరెడ్డి, ముడమంచు మంగయ్య, వల్లపునేని వీరాచారి, ఐనోలు వెంకటేశ్వర్లు, ఎగ్గోని రవి, ఎగ్గోని గురవయ్య, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మంగళవారం కురిచేడులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, ఎస్సీపాలెంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్సార్..అని కొనియాడారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు యన్నాబత్తుల వెంకట సుబ్బయ్య, సర్పంచ్‌లు కేశనపల్లి కృష్ణయ్య, కాసు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా, జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, వీరగంధం కోటయ్య, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు ఏరువ సుబ్బారెడ్డి, నిమ్మకాయల రాజయ్య, అంకె వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు మూలె నాగమణి, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగిరెడ్డి, అంకె గోపాలకృష్ణ, వరికూటి వెంకటేశ్వర్లు, నుసుం ప్రతాప్‌రెడ్డి, మూలె బాలిరెడ్డి, నరసింహులు, సుబ్బారావు, వెంకటనర్సిరెడ్డి, గుంటక నాసరరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాయకులు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభ ఏర్పాటు చేసి వైఎస్సార్ సీఎంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు, జలయజ్ఞంలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టుకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం గురించి జ్ఞాపకం చేసుకున్నారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో వైఎస్సార్ వర్ధంతిని జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, పాస్టర్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సన్నెపోగు సుందరరాజు, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, కాపు సంఘ నాయకుడు మిడత నరసింహారావు, వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, వివిధ విభాగాల నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.అరుణాబాయి, కందూరి కాశీవిశ్వనాథ్, సూరె శ్రీనివాసులు, చిలక అంకిరెడ్డి, పెద్దకాపు వెంకటరెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, కె.నాగార్జునరెడ్డి, ఎస్.ఉస్మాన్, గోళ్ల కృష్ణ, కె.సత్యనారాయణ చౌదరి, మేడగం వెంకటరెడ్డి, జి.వెంకటరెడ్డి, డి.శ్రీనివాసులురెడ్డి, కామిశెట్టి వెంకట నరసయ్య, బి.బాలచెన్నయ్య, హరిబాబు నాయక్, యక్కలి రాంబాబు పాల్గొన్నారు.


పెద్దదోర్నాల: రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేస్తున్న నాయకులు


పెద్దారవీడు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెద్దారవీడు: దివంగనేత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలో 19 పంచాయతీల్లో ఆయన విగ్రహాలకు వైఎస్సార్ సీపీ మండల నాయకులు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్దారవీడులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, పార్టీ ఇంటలెక్చువల్ విభాగం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నూర్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


త్రిపురాంతకం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఇతర నేతలు


వై.పాలెం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


తాళ్లూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మోసం చేయడం చంద్రబాబు నైజం


దొనకొండ: తెల్లబాడులో క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఆరవల్లిపాడులో..

దొనకొండ (కురిచేడు): ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయటం చంద్రబాబు నైజమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల కృష్ణారెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు తెల్లబాడు, ఆరవల్లిపాడు గ్రామాల్లో మంగళవారం బాబు షూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు లెక్కకు మించిన హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. రెండు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలు కుటుంబంలో ఎంతమందికి అందుతున్నాయనే విషయాలను కృష్ణారెడ్డి తెలుసుకున్నారు. రెండు గ్రామాల సర్పంచ్‌లు యామన బాలిరెడ్డి, బాపనపల్లి శ్రీను, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ గుంటు పోలయ్య, దర్శి నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు కాలూరి రమణయ్య, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, మండల యూత్ అధ్యక్షుడు వడ్లమూడి బుజ్జి, కన్నెధార వెంకట సుబ్బయ్య, బాపనపల్లి పెద్ద ఆంజనేయులు, బాపనపల్లి కారు ఆంజనేయులు, యామన శ్రీనివాసరెడ్డి, యామన బ్రహ్మారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోశం నారాయణరెడ్డి, రేపూడి ముసలయ్య, రేపూడి చంద్రశేఖర్, శీలం రామ సత్యనారాయణరెడ్డి, అందుకూరి ప్రసాద్, పుల్లారావు, బండారు సుబ్బయ్య, పల్లపు తిరుపతయ్య, బాలయోగమ్మ, రమణమ్మ, రత్తమ్మ, సరస్వతి, రమాదేవి, కైపు శ్రీనివాసరెడ్డి, బాదం రమణరావు, పేరం నాగిరెడ్డి, అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.